# సూర్య

17వ

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,25 డిశంబర్ 2023



## చిన్నారి ప్రాణాల కోసం తపించిన బోస్



**గోకవరం, మేజర్ న్యూస్ :** గత కొన్ని నెలల క్రితం గోకవరం గ్రామానికి చెందిన నాలుగు సంవత్సరాల అక్షయ్ రాంకు బోన్ మ్యారో అనే వ్యాధి సోకడంతో కొన్ని రోజులు చెన్నై జి ఎం సి ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ పడుతుందని వైద్యులకు చెప్పడంతో సుమారుగా వైద్యానికి 25 లక్షల రూపాయలు అవుతాయని వైద్యులు తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న టిడిపి పార్టీ ఎస్సీమాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు పలు పత్రిక కథనాలు ద్వారా విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వీడియో వైరల్ గా మారింది. దాంతో అందరూ స్పందించి గ్రామాలు, మండలాలు, నియోజకవర్గంలో కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి ఎంతోమంది ధన సాయాన్ని అందించారు. 14 లక్షల రూపాయలను ప్రజలు సహాయం చేయగా రతన్ టాటా ట్రస్ట్ వారు ఆరు లక్షలు ప్రధానమంత్రి సహాయ నిధి ద్వారా 3 లక్షల రూపాయలు 23 లక్షలు అక్షయ్ రామ్ ఆపరేషన్ చేయడానికి డబ్బులు రావడంతో ఇంకా రెండు లక్షల రూపాయలు తక్కువయ్యాయి దాంతో తల్లిదండ్రులు మిగతా డబ్బులను చూసి ఆపరేషన్ చేయడానికి ముందడుగు వేశారు. ఇప్పుడు అక్షయ రామ్ మంచి ఆరోగ్యంతో తన స్వగ్రామమైన గోక వారానికి తిరిగి రావడంతో గ్రామస్తులంతా ఎంతో ఆనందపడ్డారు అక్షయ్ రామ్ కు ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ.. మా బాబు ఆరోగ్యం బాగవడానికి బోస్ కారణమని తెలిపారు. సూర్య ఫంక్షన్ హాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బోసు మాట్లాడుతూ.. సూర్య ఫంక్షన్ హాల్ ఓనర్ మొగలి మురళి తన వంతు సహాయంగా ఎంతో సహాయ సహకారాలు అందించారని బోసు అభినందించారు.

## ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను జనసేన పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుంది





### - కేసులకు భయపడి మౌనంగా ఉండే ప్రసక్తి లేదు
### - కాకినాడ సిటీ జనసేన పార్టీ ఇంచార్జ్ ముత్తా శశిధర్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ నియోజకవర్గం ప్రజాప్రతినిధి ద్వారంపూడి చేస్తున్న అవినీతి అక్రమాలను, దోపిడీలు దురాగతాలను ప్రశ్నిస్తే ఎదురు కేసులు పెట్టించడం పరిపాటిగా మారిందనీ ఈ విధంగా చేస్తే ప్రజలు భయపడి చేతులు ముడుచుకుని కూర్చుంటారు అనుకోవడం ద్వారంపూడి అవివేకం అని కాకినాడ సిటీ జనసేన పార్టీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ పేర్కొన్నారు.ఆదివారం స్థానిక సిద్ధార్థ నగర్ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి చేస్తున్న బియ్యం అక్రమ రవాణా ద్వారా 15 వేల కోట్ల రూపాయలు సంపాదించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నుండి కాకినాడ సిటీలోకి భారీ ఎత్తున గంజాయి తరలించి కోట్ల రూపాయలు అక్రమ ఆర్జనకు పాల్పడుతూ యువత భవిష్యత్తును నిర్వీర్యం చేయడం వాస్తవం కాదా అన్నారు.

వందల కోట్లు విలువ చేసే ప్రభుత్వ ఆస్తులు రెవిన్యూశాఖ హెచ్చరిక బోర్డులు పెట్టినా వాటిని ప్రైవేట్ పరంగా మార్చి కబ్జా చేసిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో రామేశంపేట వందల ఎకరాల్లో గ్రావెల్ క్వారీని అక్రమ మైనింగ్ ద్వారా దోచేయడం నిజం కాదా అన్నారు. కాకినాడ శివారు దుమ్ములపేట సమీపంలో మడ అడవులు ధ్వంసం చేసి చదును చేసి కబ్జాకు చేసిన ప్రయత్నాలు వాస్తవం కాదా అన్నారు. కాకినాడ మత్స్యకారులు జీవనోపాధి పొందే కుంభాభిషేకం రేవు ప్రాంతంలో అధికారం అడ్డం పెట్టుకుని వైకాపా పార్టీకి మత్స్యకారులు అనుకూలం కాదని భావించి అక్రమంగా గోడలు కట్టించిన చంద్రశేఖర్ రెడ్డి మత్స్యకారులకు జీవనోపాధి లేకుండా చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను జనసేన పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని కేసులకు భయపడి మౌనంగా ఉండే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. ఇన్ని ప్రశ్నలు సంధించిన తనపై పోలీసులు కేసు నమోదు చేసినా ఎటువంటి ఇబ్బంది లేదని శశిధర్ తెలిపారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం అటక ఎక్కించి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు పరచి భారత రాజ్యాంగాన్ని కించపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, జిల్లా సహాయ కార్యదర్శి బడే వెంకటకృష్ణ, చొడిశెట్టి శ్రీమన్నారాయణ, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించాలి..కీర్తి ప్రతిష్టలు సాధించాలి

### - ఆటల్లోనే ఆరోగ్యం దాగి ఉంది
### - ఆయుర్వేద వనమూలిక వైద్యులు జమాల్ ఖాన్




**చింతూరు,మేజర్‌న్యూస్ :** క్రీడల్లో రాణించాలి గ్రామానికిదేశానికికీర్తి ప్రతిష్ట లు సాధించాలని,ఆటల్లోనే ఆరోగ్యం దాగి ఉందని ప్రముఖ ఆయుర్వేద వనమూలిక వైద్యులు జమాల్ ఖాన్ యువతను ఉద్దేశించి మాట్లాడినారు. సకీనా మెమోరియల్ క్రికెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జమాల్ ఖాన్‌మాట్లాడుతూనేటి యువకు లు అనేకరకాల దురలవాట్లకు లోనవుతూ ఇటు సమాజానికి అటు కుటుంబానికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో ఇటువంటి క్రీడా కార్యక్రమాలు వారిలో మంచి అలవాట్లను మరియు క్రీడా స్ఫూర్తిని నింపి దేశానికి, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలను తీసుకువచ్చేందుకు దోహదపడతాయన్నారు. రోజురోజుకి బాల్యంలో పిల్లలకు ఆటల దూరమై అనారోగ్య పాలవుతూ ఆయుష్ తగ్గిపోతుందని, ఆటలు పిల్లల్లో మంచి ఆరోగ్యాన్ని కలిగించే విధంగా ఉండేవని, కేవలం విద్య మాత్రమే కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకునే ఆటలు ఆడాలని అన్నారు. యువతను ప్రోత్సహించాలని, ప్రోత్సహకాలు ప్రతి ఒక్కరూ తన వంతు సహాయంగా ఉన్నదాంట్లో ఎంతో కొంత సహాయ సహకారాలు అందిస్తూ యువతను ముందుకు నడపాలని, రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన, ఆనందకరమైన భావితరాలను అందించాల్సిన కనీస బాధ్యత నేటితరంపై ఉందన్నారు. తన వంతు సహాయంగా యువకులు కోరిన వెంటనే వారికి ఆర్థికంగా క్రీడాసామాగ్రిరూపేణా అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వివిధ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు క్రీడలపై మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమల, చింతూరు ఎస్సై శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అహమ్మద్ అలీ, సిపిఎం మండల కార్యదర్శి సేసం సురేష్, ఎర్రం శెట్టి శ్రీనివాసరావు, తెలుగుదేశం నాయకులు ఎం.డి. జహంగీర్, మల్లెల్లి వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు రామలింగారెడ్డి, జనసేన మండలాధ్యక్షులు మడివి రాజు, మెమోరియల్ సకీనా సన్స్ అక్బర్, శోకత్ అలీ, హసన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ



**ఏలేశ్వరం,మేజర్ న్యూస్ :**ఎయిమ్స్ ఫర్ సేవా ఆశ్రమం విద్యార్థులకు యుటిఎఫ్ సీనియర్ నేత, విశ్రాంత ఉపాధ్యాయులు మెతకాని రాం బాబు దుప్పట్లు అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మ న్ త్రివేణి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాంబాబు మాస్టారు ఉపా ధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాటాల్లో ముందు ఉండడమే కా కుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల నాయకులు జట్ల సోమరాజు, ఎస్‌రాజశేఖర్ జేఅప్పారావు,టిహరిచంద్ర ప్రసాద్,విద్యార్థులు ఉన్నారు.

### సాన సతీష్ ఫౌండేషన్ క్రికెట్ విజేత ఏలేశ్వరం జట్టు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న సాన సతీష్ ఫౌండేషన్ క్రికెట్ పోటీల్లో ఏలేశ్వరం జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు ప్రత్తిపాడు టిడిపి ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ 15 వేల రూపాయలు చెక్, రన్నరప్ గా నిలిచిన లంపకలోవ జట్టుకు ప్రత్యేక బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని పిలుపు ఇచ్చారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు యువతలో సామాజిక ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు మూది నారాయణస్వామి, బొద్దిరెడ్డి గోపి, వైబోగుల సుబ్బారావు యాదవ్, బెల్లాని శ్రీను, రుచి రమేష్ తదితరులున్నారు.

### కొనసాగుతున్న అంగన్వాడీల దీక్షలు



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :**తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీల సమ్మెలో భాగంగా నిర్వహిస్తున్న రిలే దీక్షలు 13వ రోజు కొనసాగాయి. ఈ దీక్షా శిబిరానికి యూటీఎఫ్ జిల్లా నాయకులు జి వీరబాబు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అంగనవాడిల సెక్టర్ అధ్యక్షురాలు కాకరపల్లి సునీత మాట్లాడుతూ మహిళలు 13 రోజులుగా రోడ్లెక్కి ఆందోళనలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రికి చీమకుట్టినట్టైనా లేదన్నారు. ఎన్నికలకు ముందు నా అక్కలు చెల్లెమ్మలు అని అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తాను అన్న జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు కనీసం పట్టించు కోవటం లేదని అన్నారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమాన్ని విరమించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల నాయకులు ఎన్ అమలావతి, సిహెచ్ వెంకటలక్ష్మి, జె రాణి, పి నూకరత్నం ఆర్ రత్నకుమారి పి దుర్గాసూర్యకుమారి కే రమ్య పి గంగాభవాని కే బంగారు పాప తదితరులున్నారు.

## బీజేపీ పాదాధికారుల సమావేశం



**అమలాపురం, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జిల్లా పాదాధికారుల సమావేశం ఈరోజు జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు అధ్యక్షతన జరిగింది. ఈ జిల్లా పదాధికారుల సమావేశానికి ముఖ్యఅతిథులుగా మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయ్యాజీ వేమ మానేపల్లి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెటుకురి సూర్యనారాయణ రాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు మాట్లాడుతూ ఈనెల 28వ తారీఖున రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవానికి మరియు బూత్‌ల కార్యకర్తల సమావేశానికి విచ్చేయుచున్నారని కనుక భారతీయ జనతా పార్టీ శ్రేణులు అందరూ 28వ తారీఖున జరిగే కార్యక్రమంలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అయ్యాజీ వేమ మాట్లాడుతూ శక్తి కేంద్రాల ఇన్చార్జిలు అందరూ తమతమ బూతు లెవెల్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులతో హాజరుకావాలని కోరారు.

ఈ సమావేశానికి అనకాపల్లి జిల్లా ఇన్చార్జి కర్రీ చిట్టిబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం మరియు అడబాల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు మోకా వెంకటసుబ్బారావు, గనిశెట్టి వెంకటేశ్వరరావు, ఇళ్ళ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు దూరి రాజేష్, కోన సత్యనారాయణ, జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆకుమర్తి బేబీ రాణి, మహిళా మోర్చా రాష్ట్ర స్పెషల్ ఇన్వైటి యనమదల రాజ్యలక్ష్మి, రాష్ట్ర నారీ శక్తి కేంద్రాల కన్వీనర్ చిట్టూరి రాజేశ్వరి, జిల్లా అధికార ప్రతినిధి మాలే శ్రీనివాస్ నగేష్, బీజేవైఎం రాష్ట్ర ఆర్టిఐ కన్వీనర్ వై. నాగ సుధా కొండలరావు , యువ మోర్చా గోదావరి జోనల్ ఇంచార్జ్ అనపర్తి వెంకటేష్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పొనుగుపాటి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జి కొల్లు సూర్యారావు, కిసాన్ మూర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకిపాటి సుబ్బారావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాడి సత్తిబాబు,యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు జగతా శాంతి, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నందూరి శ్రీరామ్ నందూరి శ్రీరామ్, యువ మోర్చా ఆర్.టి.ఐ. జిల్లా కన్వీనర్ అరిగెల తేజ వెంకటేష్, అమలాపురం పట్టణ అధ్యక్షుడు వెంపరాల భాస్కర శాస్త్రి, అమలాపురం అసెంబ్లీ కన్వీనర్ బి.ఎస్. మూర్తి, పి.గన్నవరం అసెంబ్లీ కన్వీనర్ చీపురుపల్లి వెంకటేశ్వరరావు, మండపేట అసెంబ్లీ కన్వీనర్ చేకూరి సాయిబాబు, రామచంద్రపురం అసెంబ్లీ కన్వీనర్ దూడల శంకర్ నారాయణ, కో-కన్వీనర్ సలాది శేఖర్, జిల్లా మీడియా ఇన్చార్జి చికరమెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ శుభం బన్సల్‌కు ఘన వీడ్కోలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా పనిచేసిన శుభం బన్సల్ ప్రశంసనీయమైన సేవలు అందించారని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.శ్రీమన్నారాయణ, సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనా అధికారిణి మడకం సావిత్రి అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ పనిచేసి, తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పదోన్నతితో బదిలీపై వెళ్తున్న సబ్ కలెక్టర్ శుభం బన్సల్ కు రంపచోడవరం ఏజెన్సీ డివిజన్ పరిధిలోని తాహసిల్దార్లు, రెవిన్యూ ఉద్యోగులు, సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ శుభం బన్సల్‌ను సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం, మారేడుమిల్లి, వై.రామవరం, దేవీపట్నం తహసీల్దార్లు రాజు, చిన్నం శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, యూనియన్ డివిజన్ కార్యదర్శి ఫయాజ్ బాషా (జిలానీ) మాట్లాడుతూ సబ్ కలెక్టర్ శుభం బన్సల్ సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు, ఏడు మండలాల తాహసిల్దార్లు, డిప్యూటీ తాహసిల్దార్లు, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే దేవేంద్రుడు, సర్వే సిబ్బంది, సీసీ అజీమ్, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి గీత యోగ ప్రతిభ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఈనెల 23, 24 తేదిల్లో కోనసీమ జిల్లా రాయవరం ఎస్ ఆర్ జడ్పీ హైస్కూల్లో మరియు లొల్ల మానవతా ఆశ్రమంలో జరిగిన పోటీల్లో వేట్లపాలెం రామకృష్ణ సేవా సమితి విద్యార్థిని విద్యార్థులు ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి ప్రతినిధి కంటిపూడి గోపాలకృష్ణ తెలిపారు. ఆదివారం మండలంలో శ్రీ రామకృష్ణ సేవా సమితిలో ఆయన మాట్లాడుతూ విశ్వమానవతా సంస్థ ఫౌండర్ చైర్మన్ అల్లూరి శ్రీనివాస చౌదరి ఆధ్వర్యంలో రాయవరంలో రాష్ట్రస్థాయి గీతా యోగ ప్రతిభ పోటీలు జరిగినట్లు తెలిపారు. ఈ పోటీల్లో సూర్య నమస్కారాలు యోగాసనాలు గీతా శ్లోకాలకు సంభంధించి రాజయోగ భక్తీ యోగ జ్ఞాన యోగాలు అంశాలు మరియు క్విజ్ వ్యాసరచన వృక్తత్వ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. యోగా సీనియర్ విభాగంలో ఈశ్వరి లావణ్య ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించినట్లు తెలిపారు. అలాగే భగవద్గీతలో పోటీల్లో సీనియర్ విభాగంలో ప్రియాంక హెర్నీ కుమార్ ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించినట్లు తెలిపారు. కీర్తిశేషులు అల్లూరి బాపినీడు చౌదరి వరలక్ష్మి దంపతుల స్మారకార్థం రాష్ట్రస్థాయి గీత యోగ ప్రతిభ పోటీలు నిర్వహిస్తున్న అల్లూరి శ్రీనివాస్ చౌదరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కాగా ఈ పోటీల్లో రామకృష్ణ సేవా సమితి వాలంటీర్స్ లావణ్య ఈశ్వరి జయశ్రీలు సేవలను అందించినట్లు తెలిపారు. విశ్వ మానవతా సంస్థ ఫౌండర్ చైర్మన్ అల్లూరి శ్రీనివాస్ చౌదరిచే రామకృష్ణ సేవా సమితి విద్యార్థిని విద్యార్థులు ప్రశంసా పత్రాలు మెడల్స్ మానవతా టీషర్ట్స్ బహుమతులుగా పొందినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి ప్రెసిడెంట్ కంటిపూడి సుబ్బారావు ప్రతినిధులు కంటిపూడి వెంకటేశ్వరరావు వల్లూరి వీరభద్రరావు గోలి సత్యనారాయణ కంటిపూడి బలరామమూర్తి ఎన్వి రమణ తదితరులు పాల్గొన్నారు.

### అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి -తెలుగుదేశం పార్టీ



**వి.ఆర్. పురం, మేజర్ న్యూస్ :** వరరామచంద్రాపురం, మండలంలోని పెద్దమట్టపల్లి, పంచాయితీ, పెద్దమట్టపల్లి గ్రామంలో శనివారం రాత్రి 9 గంటలకు, పండ చిరంజీవి,ఇల్లు, పూర్తిగా కాలిపోయింది. వాటిలో రెండు కులార్లు, కట్టుబట్టలతో ఆ కుటుంబం, నిలువ నీడలేకుండా ఉంది. 20,000/- రూపాయల ఆస్తి నష్ట పోవటం జరిగింది. ఆ కుటుంబాన్ని వి.ఆర్.పురం, మండలం తెలుగుదేశం పార్టీ జెడ్పీటీ.సీ. వాళ్ళ రంగారెడ్డి,తెలుగుదేశం పార్టీ కార్య దర్శి బురక కన్నా రావు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్ర ప్రసాద్, నియోజక వర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. జెడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు పక్కా గృహము మంజూరు చేయాలని కోరడమైనది.

## చెవిలో పూలతో వినూత్న నిరసన

### - కళ్ళుండి చూడలేని ప్రభుత్వం



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** చెవిలో పూలతో అంగన్వాడీ వర్కర్స్ వినూత్నంగా నిరసన తెలియజేశారు.ఆదివారం వరరామచంద్రాపురం, మండలంలోని రేఖపల్లి, సెంటర్లో గత 13 రోజులుగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సి.ఐ.టి.యు, ఆధ్వర్యంలో సమ్మె కొనసాగుతుంది. అందులో భాగంగానే ఈరోజు ఆదివారం ప్రభుత్వ నిరంకుశ విధానాన్ని వ్యతిరేకిస్తూ చెవిలో పూలు పెట్టుకొని వినూత్నంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నిరసన కార్యక్రమం, నిర్వహించారు.ఈ సందర్భంగా సి.ఐ.టి.యు జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ,మాట్లాడుతూ మా అక్కచెల్లె మ్మలు అని స్టేజీల మీద ప్రసంగాలు కాదు గత 13 రోజులుగా ఎండకు,వానకు,చలికి, దేన్నీ లెక్క చేయకుండా రోడ్లు పై, టెంట్ల క్రింద అందులో మహిళలు నిరసన తెలియజేస్తుంటే కనీసం ఈ ముఖ్యమంత్రికి కనికరం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఆడబిడ్డల ఉసురు తప్పకుండా తలుగుతుందని ఆయన చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని,లేకుంటే రెట్టింపు ఉత్సాహంతో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో భారీగా అంగన్వాడీ పాల్గొన్నారు.

### కాస్మాపాలిటిన్ క్లబ్ అధ్యక్షునిగా చౌదరి ఏకగ్రీవ ఎన్నిక



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కోకనాడ కాస్మాపాలిటిన్ క్లబ్ నూతన అధ్యక్షునిగా యార్లగడ్డ లచ్చన్న చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా క్లబ్ పూర్వాధ్యక్షులు డాక్టర్ ఎస్.వి.ఎస్.రావు వ్యవహరించారు. క్లబ్ సభ్యుల నుండి ముక్తకంఠంతో చౌదరిని అధ్యక్షునిగా ఎన్నుకునేందుకు ఆమోదం తెలపడంతో ఎన్నికలు సుఖాంతమయ్యాయి. ఉపాధ్యక్షులుగా డా.ఎస్.ఎస్.సి.చక్రరావు, కార్యదర్శిగా పి.వెంకటరాజు, సంయుక్త కార్యదర్శిగా ఆర్.ఉజ్వల కుమార్, కోశాధికారిగా బాదం జయరామ్ గోపాల్, కార్యవర్గ సభ్యులుగా డా.జి.శేషగిరిరావు, పి.సూర్యసుందర కిరణ్, వి.సూర్యనారాయణ సోమయాజులు, ఎ.ఎస్.వెంకట భీమరాజు, గారపాటి వి.ఎస్.టి.రాయుడు, తమలంపూడి వీరరాఘవరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన చౌదరిని పుష్పగుచ్ఛంతో డా.రావు అభినందనలు తెలుపగా పలువురు సభ్యులు అభినందనలు తెలిపినవారిలో ఉన్నారు. చౌదరి మాట్లాడుతూ1918లో స్థాపించబడిన ఈ క్లబ్ అన్ని వర్గాలవారికి అనేక సేవలు అందిస్తూ అభివృద్ధికి ఇతోదికంగా సహకరిం చిందన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో టెన్నిస్ కోర్ట్‌తో పాటు స్విమ్మింగ్ పూల్‌ను కూడా నిర్మించాలన్న ప్రణాళిక ఉందని, క్లబ్ సభ్యుల సహకారంతో ఈ ప్రాజెక్ట్‌లను త్వరలో పూర్తి చేస్తామన్నారు.

### మరిడమ్మ అమ్మవారికి కానుకగా బంగారు ముక్కుపుడక



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నందు వేంచేసి ఉన్న శ్రీ మరిడమ్మ అమ్మవారికి ఆదివారం పెద్దాపురం వాస్తవ్యులు కొంగర కిషోర్ దంపతులు శ్రీ అమ్మవారికి సుమరుగా 1,00000/-రూ. విలువ గల బంగారు ముక్కు పుడకను శ్రీ అమ్మవారికి కానుకగా సమర్పించుట జరిగినది. వీరికి ఆలయ వేద పండితులచే ఆశీర్వాదం,శ్రీ అమ్మవారిఫోటో, తీర్థ ప్రసాదంఅందించుట జరిగింది.

# గిరిజన కుటుంబాలకు నిత్యవసర వస్తువులు వితరణ



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండలంలోని ఎర్రగొండపాకల మరియు కూనవరం మండలంలోని టేకులొద్ది కొండరెడ్డి గిరిజన కుటుంబాలకు స్టెయిన్ లెస్ స్టీల్ సామాగ్రి, నిత్యావసర వస్తువులు, సబ్బులు, దువ్వెన, అద్దం, బొట్టు బిళ్ళలు, కాటుక, రిబ్బన్లు ఇవన్నీ కూడా ప్యాక్ చేసి కిట్టు రూపంలో అందజేయబడినవి. 120 కిట్లు వితరణ చేయడం జరిగింది. మరియు వీటితో పాటుగా పిల్లలకు పనికి వచ్చే కొన్ని దుస్తులు, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్సు, వేరు శనగ పప్పు ఉండలు వితరణ చేయడం జరిగింది. ఈ వితరణ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ (విజయవాడ) అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి వెంకటరమణ, ఫైనాన్స్ సెక్రటరీ జగదీష్ గుప్తా, రామయ్య, మాధవ్, చింతూరు సేవాభారతి వైద్యులు డాక్టర్ గంగాధర ప్రసాద్ పాల్గొన్నారు.

# బుచ్చిబాబు కుమార్తె టిడిపిలో చేరిక



**అమలాపురం, మేజర్ న్యూస్ :** పార్లమెంటు మాజీ సభ్యులు అయితాబత్తుల బుచ్చి మహేశ్వరరావు కుమార్తె పాము సత్యశ్రీ ఆదివారం మంగళగిరిలో టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో జాయిన్ అయ్యారు. ఆమె వెంట మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, బండారు సత్యానందరావు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు. ఆమె పి.గన్నవరం నియోజకవర్గం అసెంబ్లీ టీడీపీ టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. ఆమె భర్త సంపత్ ఐఏఎస్ ఆఫీసర్. ప్రస్తుతం మేఘాలయ రాష్ట్ర హెల్త్ చీఫ్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. గతంలో మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ కుమారుడు రాహుల్ గాంధీకు పర్సనల్ సెక్రటరీగా పని చేశారు.

# అమృత తరానికి సాధికారిత



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య దినోత్సవ 75 ఏళ్ల వేడుక అమృత ఉత్సవ్ తరువాత రాబోతున్న యువతరానికి సాధికారిత కల్పించే లక్ష్యంతో వికసిత్ భారత్– 2047ను భారత ప్రభుత్వం రూపొందించినట్లు ఈఓ, పి.ఆర్.డి.కె రాజశేఖర్ చెప్పారు. మండల లోని రాయభుపాలపట్నంలో ఆదివారం జరిగిన వికసిత్ భారత్ ప్రచార యాత్రలో ప్రసంగిస్తూ 2047 నాటికి మన దేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తి నిలయంగా చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ ద్వారా పథ నిర్దేశం చేసిందని రాజశేఖర్ వివరించారు. సభకు గ్రామ సర్పంచ్ చీకట్ల లక్ష్మీ సత్యనారాయణ అధ్యక్షత వహించారు . బిజెపి పెద్దాపురం నియోజకవర్గ ఇంచార్జ్ విత్తనాల వెంకటరమణ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 సంక్షేమ పథకాల గురించి వివరించారు. బిజెపి రాష్ట్ర నాయకులు రవికృష్ణ, తుమ్మల పద్మజ లక్ష్మీ, బిజెపి యువ మోర్చ నాయకురాలు కరెడ్ల దేవి ప్రసంగించారు పంచాయతీ కార్యదర్శి ఫణి కుమార్ వందన సమర్పణ చేశారు.–ఆర్ బి కొత్తూరులో ..ఆర్‌బి కొత్తూరులో జరిగిన వికసిత్ భారత్ సభకు గ్రామ సర్పంచ్ అడ్డాల మరియమ్మ అధ్యక్షత వహించారు.పంచాయతీ కార్యదర్శి జ్యోతుల పద్మరాజు వందన సమర్పణ చేశారు.

# జై భారత్ జాతీయ అధ్యక్షుడుగా జెడి.లక్ష్మీనారాయణ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** జై భారత్ జాతీయ పార్టీ అధ్యక్షుడిగా సి బి ఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ఎంపికయ్యారు. కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన గోరకపూడి చిన్నయ్ దొర ఆధ్వర్యంలో జై భారత్ నేషనల్ పార్టీ గత మూడేళ్ల క్రితం ఏర్పాటు చేయబడింది. ఇప్పటివరకు అధ్యక్షుడిగా కొనసాగుతున్న గోరకపూడి చిన్నయ్య దొర విజయవాడ కేంద్రంగా కార్యకలాపాల నిర్వహణకు ఏర్పాట్లు చేపట్టి, జెడి లక్ష్మీనారాయణను జాతీయ అధ్యక్షులుగా ప్రకటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొరకపూడి చిన్నయ్య దొర మాట్లాడుతూ జయభారత నేషనల్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా సి బి ఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ కొనసాగుతారని అన్నారు రానున్న లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు జై భారత్ నేషనల్ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు.

# వైష్ణోదేవి గ్యాస్ ఏజెన్సీపై కేసు నమోదు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో ఇండేన్ గ్యాస్ డెలివరీ వెహికల్‌లో ఉన్న గ్యాస్ సిలిండర్లు తనిఖీ చేశారు. 30 సిలిండర్లు తిరిగి తూకం వేయగా ఒక సిలిండర్ 14.2 కు గానూ 13.9 ఉన్నట్టు గుర్తించి సదరు వైష్ణోదేవి గ్యాస్ ఏజెన్సీ, ప్రత్తిపాడు కేసు నమోదు చేయడం జరిగింది. జాతీయ వినియో గారుల దినోత్సవం వారంలో భాగంగా అందరూ చైతన్యంగా ఉండాలని వినియోగదారులు ప్రశ్నించడం తోనే సగం మోసాలు అరికట్టవచ్చని చెప్పారు.

# "ఆర్ట్స్ కళాశాల అధ్యాపకురాలు అనూషకు డాక్టరేట్ అవార్డు ప్రధానం"



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఆర్ట్స్ కళాశాల బయో టెక్నాలజీ విభాగం అధ్యాపకురాలు శ్రీమతి కే అనూష డాక్టరేట్ అవార్డు ప్రధానం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్ కె తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్కే రామచంద్ర రావు మాట్లాడుతూ " మత్స్య ఆహారంలో వ్యాధికారక విబ్రియో జాతుల ఆవిర్భావాన్ని ప్రభావితం చేసే సూక్ష్మజీవుల పరస్పర చర్యలు" అనే అంశంలో పరిశోధన చేసి కృష్ణ యూనివర్సిటీ మచిలీపట్నం నందు పరిశోధనా గ్రంధాన్ని సమర్పించారని ఈ నెల 22న అవార్డు ప్రధానం జరిగిందని తెలిపారు. అనూష కళాశాలలో మహిళా ఎన్ సి సి విభాగానికి సమన్వయకర్తగా ఉన్నారని తెలిపారు.ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ, కళాశాల ప్రిన్సిపల్ పరిశోధనలపై మక్కువతో నన్ను ప్రోత్సహించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాప కులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీశైల శాస్త్రి, బయో టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ బి నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వాడుకుని వదిలేయడం న్యాయమా... జగనన్నా



**– మోకాళ్లపై కూర్చుని సమగ్రశిక్షా ఉద్యోగుల నిరసన**
**– నిరవధిక సమ్మె 5వరోజు**

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** జగన్ ఇచ్చిన హామీ మేరకు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో పనిచేసే కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్,పార్ట్‌టైం ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ మొదలుపెట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 5వరోజుకు చేరింది.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా జేఏసీ అధ్యక్షులు ఎం.చంటిబాబు, జిల్లా కార్యదర్శి ఎ.సత్యనాగమణి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు అందించే అమ్మఒడి, విద్యాదీవెన, నాడు నేడు వంటి పథకాలను విజయవంతం చేయడంలో సమగ్రశిక్ష ఉద్యోగుల పాత్ర కీలకమైనదని, జగన్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలో అమలు చేసే ప్రతి పథకాన్ని దగ్గరుండి విజయవంతం చేస్తున్న ఉద్యోగులను తన రాజకీయ అవసరాలకు ఉపయోగించుకుని, జీతాలు పెంచమనే సరికి రోడ్డున పడేసి జగన్ ప్రభుత్వానికి సంబంధం లేనట్టుగా వ్యవహరించడం సరికాదన్నారు. తక్షణం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, హెచ్.ఆర్ పాలసీ అమలుచేయాలని, అసెంబ్లీ సాక్షిగా జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లుగా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ఈరోజు సమ్మె శిబిరానికి యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నగేష్, చక్రవర్తి, ఎస్.గోవింద రాజులు, డి.కనకదుర్గా, కె.వి.వి నాగేశ్వరరావు, సామర్లకోట ఎం.ఈ.ఓ శివరామకృష్ణ, పెద్దాపురం ఎం.ఈ.ఓ చౌదరి, జె.రమణ, ఎం.ఈ.ఓ 1 బి.కృష్ణవేణి, ఎం.ఈ.ఓ 2 పి.సత్యన్నారాయణ, బహుజన టీచర్స్ ఫెడరేషన్ నాయకులు బొజ్జా శరత్, ఏపీ స్కూల్ టీచర్స్ యూనియన్ నాయకులు చలపతి మద్దతు తెలిపి ఆర్థిక సహాయం అందించారు. జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు పివివి మహాలక్ష్మి, ఏ.లోవరాజు, సహాయ కార్యదర్శులు జి.నారాయణ, శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పి.రాజు, ఎం.గంగాధర్, రాధాకృష్ణ నాయకత్వం వహించారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరిగా మహమ్మద్ ఇస్మాయిల్



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకర్‌రావు చేతులు మీదుగా నియామక పత్రాన్ని మహ్మద్ ఇస్మాయిల్ అందుకున్నారు. అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన మహమ్మద్ ఇస్మాయిల్ ను జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరి గా కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. తనను నియమించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలంగా పనిచేస్తూ మండల కో–ఆప్షన్ మెంబెర్‌గా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సెక్రెటరీగా పనిచేశానని, నా సేవలు గుర్తించి నన్ను జిల్లా జనరల్ సెక్రెటరీగా నియమించారని, నేను ఇంకా బాధ్యతాయుతంగా పని చేస్తానని అన్నారు. అలాగే మండలంలో నాకు సహకరిస్తున్న ఏపీసీసీ జనరల్ సెక్రెటరీలు మహమ్మద్ ఆరిఫ్, మాచవరపు శివన్నారాయణ, మండల అధ్యక్షులు నెల్లి వెంకటరమణ, పీసీసీ మెంబర్ ములపర్తి మోహన్‌రావు, మండల సెక్రటరి ఆదుర్తి నారాయణమూర్తి, కొల్లి సరోజని, అబిబి నేలపూడి సుందర్‌రావు తదితరులకు ఇస్మాయిల్ కృతజ్ఞతలు తెలియజేసారు.

# విజిల్స్ ఊదుతూ నిరసన తెలిపిన అంగన్‌వాడీలు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** 13 రోజుల నుండి సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి వినపడడం లేదని నిరసన తెలుపుతూ పెద్దాపురంలో అంగన్‌వాడీలు విజిల్స్ ఊదుతూ నిరసన తెలియజేసారు. ఎ.పి. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె 13వ రోజు మున్సిపల్ సెంటర్‌లో కొనసాగింది. ఈ సందర్భంగా టెంట్‌లో ఉన్న అంగన్‌వాడీలు విజల్ ఊదుతూ రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని నినాదాలు చేసారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కార్యదర్శి దాడి బేబి మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు వినకుండా రాష్ట్ర ప్రభుత్వం చెవులు మూసుకుందని వాటికి వినపడడానికే విజల్స్ ఊదుతున్నామని తెలిపారు. కళ్ళుండి చూడలేని గుడ్డి ప్రభుత్వం, చెవులుండి వినలేని చెవిటి ప్రభుత్వం, నోరుండి మాట్లాడలేని మూగప్రభుత్వం అని ఎద్దేవ చేసారు.రాష్ట్రంలో 13 రోజులుగా సమ్మె కొనసాగుతుంటే ముఖ్యమంత్రి షికార్లు చేస్తున్నార న్నారు. మహిళలు నా అక్కచెల్లెమ్మలు అనే జగన్‌మోహన్ రెడ్డికి మహిళలపట్ల కనీస గౌరవం లేదన్నారు. మంత్రులు, ఎమ్.ఎల్.ఎల ను మార్చే పనిలో ఉన్న జగన్‌కు అంగన్వాడీల భాదలు తీర్చే తీరకలేకుండా పోయిందా అని ప్రశ్నించారు. ఆదివారం రోజు కూడా సమ్మె శిబిరంలో అంగన్‌వాడీలు పెద్దఎత్తున పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్, ఐద్వా నాయకురాలు కూనిరెడ్డి అరుణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నిరాహారదీక్ష కార్యక్రమంలో ఎస్తేరు రాణి, నాగమణి, అమల, టి.ఎల్. పద్మ, కాలే దేవి, జె.కుమారి, జ్యోతి, లోవతల్లి, వసంత కుమారి, వెంకట లక్ష్మీ, నాగమణి, స్నేహలత, సావిత్రి, రత్నం, లక్ష్మీ, మహాలక్ష్మీ, లోవకుమారి, మంగలక్ష్మీ, రజని తదితరులు పాల్గొన్నారు.

# జనంలోకి జనసేన



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** జోష్ పెంచిన జనసేన పార్టీ ఇంచార్జ్ ఉదయ్ రానున్న 2024 సార్వత్రే ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం నల్లేరు మీద నడకలా కనిపిస్తుంది. వాడ వాడలా జనసేన పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణ పిఠాపురం నియోజకవర్గంలో రోజురోజుకు మారనున్న రాజకీయ సమీకరణాలు పే చ్చోద్దుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి అని పలువురు స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు ఎక్కడ చూసినా జనసేన పార్టీ ఇంచార్జ్ తంగేళ్ల ఉదయ శ్రీనివాసకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఈసారి నియోజకవర్గంలో జన సైనికుల హవా కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్నారు. పిఠాపురం నియోజకవర్గం లో 20 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వృద్ధులు యువకులు సైతం పవన్ కళ్యాణ్ ప్రజలకు చేసే సామాజిక సేవలు యువకుడు తంగిళ్ళ ఉదయ శ్రీనివాసు తెగింపు జనసేన పార్టీకి కలిసివచ్చే అవకాశాలు స్పష్టమవుతున్నాయి. టిడిపి వైసిపి కాంగ్రెస్ పార్టీల నాయకులు కార్యకర్తలు సైతం జనసేన పార్టీపై ఆసక్తి కనపరుస్తున్నారు. ఇప్పటికే యు కొత్తపల్లి పిఠాపురం రూరల్ గొల్లప్రోలు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో కులాలకు మతాలకు అతీతంగా అన్ని వర్గాలలో యువతీ యువకులు పెద్ద ఎత్తున జనసే పార్టీని గెలిపించుకోవాలన్నా పట్టుదలతో ప్రజలు సాప కింద నీరుల వ్యవహరిస్తున్నారు. 2014 లో నియోజకవర్గ ప్రజలు ఇండిపెండెంట్ అభ్యర్థికి పట్టం కడితే రైతులను నట్టేట ముంచేశాడు అని పలువురు పేర్కొంటున్నారు ఇప్పటికే రాష్ట్రం తో పాటు నియోజకవర్గం అభివృద్ధి కుంటుబడింది అభివృద్ధి అంటే సీసీ రోడ్ల నిర్మాణాలు తల తల మెరిసే భవంతులు కాదు సగటి పేదవాడు స్వేచ్చగా బతికితేనే అన్ని రంగాల అభివృద్ధి అంటున్నారు 2014 నుండి పిఠాపురం నియోజకవర్గం ఆలగొల్లు పాలకొల్లుగా మారింది అన్నారు. ప్రజా ప్రతినిధి అంటే ఓట్లు వేసిన ప్రజలను కుటుంబ సభ్యుల వలె కాపాడుకోవటమే ఆ ప్రజా ప్రతినిధి లక్ష్యం ప్రస్తుత రాజకీయ పార్టీలకు ప్రజలు పట్టం కట్టి ఉసురు మంటున్నారు. జనసేన పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు తంగెళ్ల గెలుపు నల్లేరు మీద నడకేదని ప్రజల నుండి బలంగా వినిపిస్తున్న మాట. ఎన్నికల నాటికి రాజకీయ సమీకరణాలు ఎటు మారతాయో వేచి చూడాలి మరి...

# రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయానికి కృషి చేయాలి

**– మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయానికి నియోజకవర్గ ఇన్చార్జి లతోపాటు మండల పార్టీ క్యాడర్ను కలుపుకొని పోయి టిడిపి పార్టీ విజయానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ వంతల రాజేశ్వరి అన్నారు. మండల కేంద్రమైన రాజవొమ్మంగి ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద ఆదివారం మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన అరకు పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు దంతులూరి శివ రామచంద్ర రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారా లోకేష్ యువగలం పాదయాత్రలో మండలం నుండి సుమారు 200 మంది వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆ పార్టీని వీడి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని వీరంతా మండల క్యాడర్ ఆధ్వర్యంలో పనిచేయాలని 2024 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లోపూర్తిగా కష్టపడి పనిచేయాలని వారికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంతల రాజేశ్వరి,అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు శివ రామచంద్రరాజు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మండల ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, జనసేన మండల అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, మండల మహిళా అధ్యక్షురాలు సావిత్రి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లోత లక్ష్మణరావు ఎంపీటీసీ నల్లారి సత్తిబాబు ఉపాధ్యక్షులు కనిగిరి వెంకటరమణమూర్తి ముప్పన మోహన్,పెద్దిరెడ్లసత్తిబాబు, గణజాల తాతారావు, వాసంశెట్టి గంగ, జెట్టి మధు, శ్రీను చిన్నారావు లోవరాజు, బుజ్జి వీరబాబు బాబురావు తదితరులు ఉన్నారు.

# రాజవొమ్మంగిలో అంగన్వాడీలు కొవ్వొత్తులతో నిరసన



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్:** అంగన్వాడీలున్యాయమైనసమస్యల పరిష్కారించాలం టూ ఆదివారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. సమస్యల సాధనకై అంగన్వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 13వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్బ్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల కార్యదర్శి కె వెంకటలక్ష్మి, సిఐటియు నాయకులు పి రామరాజు,టి శ్రీను, తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటి కైనా స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అంగన్వాడీల నిరసనకు స్థానికులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు సీహెచ్ కుమారి,రత్నం, రాజేశ్వరి,వీరయమ్మ, వీరలక్ష్మి, కన్నమ్మ,రాధ తదితరులు పాల్గొన్నారు.

# యేసు ప్రభువు ఆశీస్సులు అందరిపై ఉండాలి

**– క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** యేసు ప్రభువు ఆశీస్సులు అందరిపై ఉండాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా పేర్కొన్నారు. ఏసుక్రీస్తు మానవునిగా జన్మించి ప్రపంచ మానవాళి శాంతి సంతోషాల కోసం కరుణ, ప్రేమను అందరికి పంచారన్నారు. యేసు క్రీస్తు చూపిన సత్యమార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని అన్నారు. యేసుక్రీస్తు మానవాళికి చూపిన కరుణ, ప్రేమ, శాంతి మార్గాలు ప్రతి వ్యక్తి నడుచుకోవాలని తెలిపారు. క్రీస్తు ప్రవచించిన విధంగా తోటివారికి సహాయ పడడంలోనే దైవత్వం ఉందన్నారు. సమాజంలో ఆయన చూపిన కరుణ, జాలి, ప్రేమ మార్గాన్ని అందరు అనుసరించాలన్నారు. తోటివారిపై గౌరవం, దయ కల్గి ఉండాలని, ప్రతి క్రైస్తవుడు యేసు చూపిన మార్గంలో పయనించి సమాజంలో మంచి వ్యక్తులుగా రాణించడమే కాకుండా తోటి మానవులను ప్రేమించాలని అన్నారు.

# ఏజెన్సీలో పర్యాటక వాహనాలు జోరు

**– ప్రమాదాల బారిన పడి పలువురుకి గాయాలు**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** క్రిస్మస్, వారం చివరిలో వరుసగా సెలవు దినాలు రావడంతో రంపచోడవరం, మారేడుమిల్లి పర్యాటక ప్రదేశాలకు జనం పోటెత్తారు. పర్యాటక ప్రాంతాలకు పెద్ద ఎత్తున వాహనాల్లో ప్రయాణీకులు రావడంతో వాహనాల రద్దీ పెరిగింది. దీంతో గోకవరం–రంపచోడవరం–మారేడుమిల్లి ప్రధాన రహదారిపై పలుచోట్ల ఆదివారం ప్రమాదాలు జరుగుతున్నాయి. రంపచోడవరం మండలం పెద్దగెడ్డాడ సమీపంలో ఆటో–కారు ఢీకొని పలువురు గాయపడ్డారు. ద్విచక్ర వాహనాలు సైతం ప్రమాదాల్లో చిక్కుకున్నాయి. ఏజెన్సీ ప్రాంతానికి వచ్చే యువకులు కొంతమంది మద్యం సేవించి వాహనాలు నడపడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆదివారం ఒక్కరోజే వేలాది వాహనాలు ఏజెన్సీ ప్రాంతానికి రావడంతో రోడ్లన్నీ జనంతో కిటకిటలాడాయి. వసతికి అద్దె గదులు లభ్యం కాకపోవడంతో టెంట్‌లతో పర్యాటకులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు.

# అగ్నిప్రమాద బాధితులకు గుడ్ సీడ్ సాయం



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అమలాపురం రూరల్ మండలం నడిపూడిలో జరిగిన అగ్నిప్రమాదంలో దొండపాటి లోవరాజు తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యి కుటుంబం పట్టుబట్టలతో మిగిలారు. విషయం తెలుసుకున్న అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు బాధిత కుటుంబానికి సాయం అందించారు. ఆదివారం గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు బాధిత కుటుంబానికి దుస్తులు, వంట సామాగ్రి, నిత్యవసర వస్తువులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెల్లుబోయిన నాని, ఉప సర్పంచ్ కాట్రు వసంత కుమార్, వాసంశెట్టి భానోజీ, ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మీప్రసాద్,కుంచే వెంకటేశ్వరరావు మనోజ్ కొంకి, పరమట రాజేష్, కుంచే అర్జున్, దోనిపాటి రాంబాబు, పరమట జాన్, పోలినాటి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు ట్రాన్స్‌ఫారం స్తంభాన్ని ఢీకొన్న బస్సు

**– త్రుటిలో తప్పిన ప్రమాదం**




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని ర్యాలీ గ్రామంలో వేంచేసియున్న ప్రముఖ పుణ్యక్షేత్రం జగన్మోహిని కేశవ ఆలయానికి ఎపి 31 టిహెచ్ 6458 గల బస్సులో వైజాగ్ నుండి వచ్చిన యాత్రికుల బస్సు కరెంటు ట్రాన్స్‌ఫారం స్తంభానికి ఢీకొని మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న 50 మంది యాత్రికులు బస్సులో ఉండగా సమయానికి కరెంటు ట్రిప్ అవడంతో ఎటువంటి ప్రాణాపాయం కలగలేదు. అక్కడే ఉన్న విద్యుత్ సిబ్బంది స్పందించి హటావుటిన ఎటువంటి ఇబ్బంది పడకుండా పనులు చేయటంతో ఎవరికీ ఎటువంటి ప్రాణాపాయం జరగలేదని యాత్రికులు వివరించారు.

ఈ ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు రోజు పెరుగుతూ ఉండడంతో భారీ యాత్రిక బస్సులు, వాహనాలు వస్తూ ఉంటాయి. గతంలో చిన్న చిన్న ప్రమాదాలు జరిగినా, ఎటువంటి ప్రాణనష్టం కలగలేదు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.